తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
15 మే 2025
పేజీలు : 10
Follow :


# దొంగల ముఠా అరెస్ట్

◆ 29 తులాల బంగారం, 47 తులాల వెండి, రూ.4 లక్షల నగదు, స్ప్లెండర్ బైక్ స్వాధీనం

◆ డియస్పీ సత్త్యయ్య గౌడ్





**సంగారెడ్డి టౌన్ మే 14 (జనం సాక్షి)**

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు సంగారెడ్డి డియస్పీ సత్త్యయ్య గౌడ్ తెలిపారు. బుధవారం సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్లో విలేకరుల సమావేశంలో డియస్పీ వివరాలు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా దొంగతనాలు నివారించాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాను సారం సంగారెడ్డి డియస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సంగారెడ్డి బైపాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఒక ఆటో నెంబర్ ఏపీ 23 టీవి 0092 గల దానిలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెల్లుతుండగా ఆటోను ఆపే క్రమంలో నలుగురు వ్యక్తులు ఆటో దిగి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసు వెంబడించి పట్టుకొవడం జరిగిందన్నారు. వివరాలలోనికి వెళ్ళితే..... ఒకే కుటుంబానికి చెంది న నిందితులు జల్సాలకు అలవాటు పడి, తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని పగలు రెక్కి నిర్వహించి, తాళం వేసిన ఇళ్లను ఎంచుకొని, రాత్రి దొంగతనాలకు పాల్పడుతూ నలుగురు నిందితులు కలిసి జిల్లాలో హత్నూర, సంగారెడ్డి టౌన్ సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో ఈ సంవత్సరం 6 దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. గతంలో సంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలైన వికారాబాద్, మోమిన్ పేట్, సైబరాబాద్, నర్సాపూర్ లలో నిందితుడు మార్ల యాదగిరి 35 దొంగతనాలు, మార్ల యాదగిరి మైనర్ నేరస్తుడు కలిసి 12 దొంగతనాలు మొత్తం 53 దొంగతనాలు చేసినట్లు నేరాన్ని అంగీకరించారని డిఎస్పి తెలిపారు . పై నిందితుల వద్ద నుండి 29 తులాల బంగారం, 47 తులాల వెండి, నగదు 4 లక్షలు, ఒక స్ప్లెండర్ బైక్ నెంబర్ టీజీ 15 4822 స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించడం జరుగుతుంద న్నారు. ఈ కేసు ఛేదనలో కీలకంగా వ్యవహ రించిన సంగారెడ్డి రూరల్ సి.ఐ క్రాంతి కుమార్, ఎస్.ఐ రవీందర్ క్రైమ్ సిబ్బంది షాకిర్ నాగరాజు, రాజు, నర్సింలు లను డియస్పీ అభినందించారు.

సిఈఐఆర్ పోర్టల్ ద్వారా

# 91 మొబైల్ ఫోన్లు రికవారి

**బాధితులకు అందజేసినా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 14 (జనం సాక్షి):** పోగొట్టుకున్న మొబైల్ లను 91 మందికి సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పట్టుకుని బాధితులకు జిల్లా ఎస్పి యోగేష్ గౌతం బుధవారం అందజేశారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వెబ్ పోర్టల్‌లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 91 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ ఆధారంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 91 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 15 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు ఈరోజు అప్పగించడం జరిగింది. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్లను కొనరాదు అని, చోరీ అయిన మొబైల్ ఫోన్లను కొనడం అమ్మడం నేరమని ఎస్పి తెలిపారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 91 ఫోన్‌లను నూతన టెక్నాలజీ సాయంతో ఐటి కోర్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది అందుకు ఐటి కోర్ టీమ్ ను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఎస్సైలు సునీత, రమేష్, నరేష్ , పోలీసు సిబ్బంది, మొబైల్ తీసుకున్న వారు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త ట్రాక్టర్లు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి




**తూప్రాన్ మే 14 (జనం సాక్షి):**

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో ప్రజారోగ్య విభాగం యందు పట్టణంలోని ఇంటింటి నుండి చెత్త సేకరణ వాణిజ్య సముదాయాల నుండి చెత్తను సేకరించుటకు, తూప్రాన్ పట్టణాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుటకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరు గుపరు చుటకు గాను నూతనముగా (టియుఎఫ్ఐడిసి) నిధుల నుండి రెండు చెత్త సేకరణ ట్రాక్టర్లను మాజీ ఎమ్మెల్యే తుమ్ము కుంట నర్సా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, బాణాపురం రాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మామిండ్ల కృష్ణ, బజారు విశ్వరాజ్, నాగరాజు గౌడ్, ఎండి ఉమర్, దీపక్ రెడ్డి, దుర్గం నాగేష్, బొల్లు నాగులు, తుమ్మట శ్రీనివాస్, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నె భాస్కర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు, కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, మే 14 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా అడ్మిషన్లకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆవిష్కరించారు. మైనార్టీ విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు జిల్లా మైనారిటీ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వృత్తి పనికి అనుమతి ఇప్పించాలి

**ఎంపీని కలిసిన వడ్డెరలు**



**కొల్చారం, మే 14 (జనం సాక్షి):**

వడ్డెర వృత్తి పనికి అనుమతి ఇప్పించాలని రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తిరి మారయ్య ఆధ్వర్యంలో కొల్చారం మండలా నికి చెందిన వడ్డెరలు బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ కొల్చారం లోని స్థానిక గుట్టపై తమ వృత్తిపనైన రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్న వడ్డెరలకు అధి కారులు అభ్యంతరం తెలపడంతో ఉపాధి కోల్పోయి వలస బాట పట్టారని ఎంపీకి వివరించా మన్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరి స్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా అటవీ శాఖ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు సైతం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షులు ఎత్తరి మారయ్య ,మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల దుర్గ సాయిలు, కొల్చారం మండల అధ్యక్షులు జరుపటి రాజు శివరాత్రి శ్రీనివాస దరంగుల మల్లయ్య దండుగుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగల్ కడుమూరులో పోలీస్ పికెటింగ్



**అమరచింత, మే 14 (జనం సాక్షి)**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని అమరచింత మండలం నాగల్ కడుమూర్ గ్రామం వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా చివరి బార్డర్ అయినా నాగల్ కడుమూర్ వద్ద నర్వ, మ క్తల్, జూరాల ప్రాజెక్టు నుంచి వాహనాలను ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను తరలించకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఒండు మట్టి దోపిడీ అరికట్టాలి

- రైతులకు న్యాయం చేయాలి
- బిజెపి జిల్లా నాయకుడు రాజేష్ యాదవ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 14 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా ధన్వాడ పెద్ద చెరువు నుండి మరికల్ మండలానికి అక్రమంగా ఓండు మట్టి తరలిస్తూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని జిల్లా బిజెపి నాయకుడు రాజేష్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధన్వాడ పెద్ద చెరువు నుండి మరికల్ మండలానికి టిప్పర్లతో అక్రమంగా మట్టి తరలిస్తున్న రని రైతుల భూములు సారవంతం కోసం ఉపయోగపడే ఒందు మట్టి ఇటుకల బట్టిల పాలు అవుతు న్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పొలాలకు కొట్టాల్సిన ఒండు మట్టి, అక్రమంగా ఇటుక బట్టీలకు తిప్పర్ల ద్వారా తరలిస్తు కోట్లల్లో దండుకుంటున్నారనీ ఆరోపించారు అధికార పార్టీ నాయకుల అండదండలతోనే అక్రమ దందా జరుగుతున్నదని అన్నారు. మట్టి మాఫియాపై జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, ధన్వాడ, మరికల్ రెవిన్యూ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారులు స్పందించి మట్టి మాఫియాను అరికట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మోసాలకు పాల్పడిన మన్నే సాయిచరణ్ అరెస్ట్

**కొల్చారం, మే 14 (జనం సాక్షి):**
చెడు వ్యసనాలకు అలవాటు పడి ఎంతోమందిని నమ్మించి మోసగించడంతో పాటు తండ్రి మృతికి కారణమైన మన్నే సాయిచరణ్‌ను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు కొల్చారం ఎస్ఐ మమ్మద్ గౌస్ తెలిపారు. మన్నే సాయిచరణ్ గత కొన్ని రోజుల నుండి చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు అలవాటు పడి బాలరాజు గౌడ్ వ్యవసాయ భూమి అప్పాజిపల్లి గ్రామ శివారులోని 70 గుంటల వ్యవసాయ భూమిని మూడు కోట్లకు అమ్మి స్తానని బాలరాజ్ గౌడ్‌తో ఒప్పందం పరుచుకొని టెన్ పర్సెంట్ ఇవ్వాలని ఒప్పుకోలు చేసుకుని తర్వాత బాలరాజు వ్యవసాయ భూమిని మూడు కోట్లకు మాట్లాడినానని 85 లక్షల చెక్కును చూపించి సాయి చరణ్ 10% కింద 30 లక్షల రూపాయలు బాలరాజ్ గౌడ్ నుంచి తీసుకొని తరువాత మొహం చాటేసి భూమి అమ్మకుండా తీసుకున్న 30 లక్షల రూపాయలు తిరిగి బాల్రాజ్ గౌడ్ ఇవ్వకుండా మొహం చాటేసి తిరుగుతూ బాలరాజు గౌని మోసం చేసినాడు. అలాగే పలు మోసాలకు పాల్పడ్డాడు. కొల్చారం ఎస్ఐపి మహమ్మద్ గౌస్ చేదించి నిమిత్తం పట్టుకొని రిమాండ్ నిమిత్తము మెదక్ కోర్టుకు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## మహిళలకు అవగాహన సదస్సు





**చిన్న శంకరంపేట్ మే 14(జనం సాక్షి)**
జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు, మెదక్ షీ టీం ఆధ్వర్యంలో బుధవారం చిన్న శంకరం పేట మండల కేంద్రంలో మహిళా సంఘాల మహిళలకు అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం అధికారి మాట్లాడుతూ షీ టీం సిబ్బంది నిత్యం మహిళలకు రాంగ్ కాల్స్ చేసి ఇబ్బంది గురిచేసిన, చిన్న పిల్లల పట్ల తప్పుగా ప్రవర్తించిన, రోడ్లపై మహిళలను ఏడిపించిన, ప్రేమ పేరుతో వేధించిన, షీ టీం మెదక్ నెంబర్ 6303923823 కుఫోన్ చెయ్యగలరని తెలిపారు.

## వివేకానంద విగ్రహం ధ్వంస దుండగులను శిక్షించాలి

**- రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన బిజెపి, హిందూ సంఘాల నాయకులు**

**నంగునూరు, మే 14 (జనం సాక్షి)**





మండల కేంద్రమైన నంగునూరులోని వివేకానంద సర్కిల్లో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజెపి, హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు వెంకటరామి రెడ్డి బుధవారం రాత్రి రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్, జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్, మండల శాఖ అధ్యక్షుడు చౌడు చర్ల వెంకట రాంరెడ్డి నాయకులు పరకాల తిరు పతి రెడ్డి, వాసరి యాదమల్లు తదితరులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ప్రజా సమస్యలు గాలికి

- గాలి మోటార్లలో మంత్రుల పర్యటనలు
- అప్పుల రాష్ట్రంలో హంగామాలు ఆర్భాటాలు
- సుందరీమణుల రాకతో సుందరీకరణ
- అందగత్తెల రాకతో 1000 మంది పోలీసుల బందోబస్తు
- అందగత్తెల పర్యటనతో హంగామా
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్



**వనపర్తి బ్యూరో మే 14 జనంసాక్షి**
రాష్ట్రంలో ఒకపక్క ఆర్థిక సంక్షోభం మరోపక్క నిలిచిపోయిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలు కటిక దారిద్రంతో జీవిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలి రాష్ట్ర మంత్రులు గాలి మోటార్లలో తిరుగుతున్నారని మరోపక్క ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 72వ మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హంగామా హార్భాటాలు చేస్తుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు సమయం గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా సంక్షేమ పథకానికి ఖర్చు చేయలేదని ఎక్కడ ఒక అభివృద్ధి పని చేపట్టలేదని అలాంటి ప్రభుత్వం ఇటీవల ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొంతు కోసిన కూడా నేను ఏమి చేయలేను అంటూ చేతులెత్తి మాట్లాడడం అందరికి తెలిసిన విషయం అయినప్పటికీ 2025 మిస్ వరల్డ్ ప్రపంచ అందగత్తెలు ప్రపంచంలోనే 120 దేశాల నుంచి సుందరిమణులు తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం చేస్తున్న ఖర్చు ఏర్పాట్లు దాదాపు 1000 మంది పోలీసులతో బందోబస్తు ఈ తెలంగాణ సాంప్రదాయానికి విరుద్ధంగా ఉందని ఆయన ఆరోపించారు. సాంప్రదాయ భారత దేశంలో మహిళలను ఒక దేవతగా కేంద్ర ప్రభుత్వం భారతదేశ మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తూ కట్టుబొట్టు కలిగిన ఈ భారత దేశ మహిళలకు మిస్ వరల్డ్ ప్రపంచ అందగత్తెల పర్యటన అవమానాన్ని కలిగిచ్చే విధంగా ఉందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపం మార్చిన ముఖ్యమంత్రి తెలంగాణ ఆడపడుచుల యొక్క గౌరవాని దెబ్బతీసే విధంగా ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ నెల 16న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని దాదాపు పురాతనమైన 750 సంవత్సరాలు చరిత కలిగిన పిల్లలమర్రి కేంద్రాన్ని ప్రపంచ సుందరీమణులు దర్శించుకున్న సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటం పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. భారతమాత గౌరవాన్ని ప్రతిష్టను అవమానపరిచే విధంగా ఆడవాళ్లను ఆట బొమ్మలుగా చిత్రీకరించేందుకు కొన్ని వేల రూపాయల కోట్లు ఖర్చుపెట్టి ఈ ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఆయన అన్నారు.

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి ఈ ప్రభుత్వం అనవసరమైన కార్యక్రమాల పేరుతోన రాష్ట్రాన్ని దివాలా తీయడానికి కుట్ర చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఖజానాల్లో నిధులు లేనప్పుడు రాష్ట్ర మంత్రులు ఏ చిన్న ప్రభుత్వ కార్యక్రమం జరిగిన గాలి మోటార్లలో ఎందుకు పర్యటిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. హెలికాప్టర్ లేనిది రాష్ట్ర మంత్రులు బయటికి పర్యటించలేకపోతున్నారని ఈ రాష్ట్రంలో సంక్షేమాన్ని విస్మరించి సంక్షోభంలో నెట్టడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు ప్రజలకు ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రైతు రుణమాఫీ అందలేదని తొందరలోనే వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమవుతున్నారని అలాంటి రైతులకు బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలు ఇప్పించే కార్యక్రమం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్న సందర్భంగా రైతులు ఎంతో ఆశపడి వ్యవసాయానికి సిద్ధపడుతున్నారని అలాంటి రైతుల కోసం ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇటీవల అకాల వర్షాలు ఈదురుగాలులతో నష్టపోయిన ప్రజలను రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎక్కడ చూసినా వేసవికాలంలో తాగునీటి సమస్యతో విద్యుత్తు సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు.

ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ప్రభుత్వం టైంపాస్ పాలన కొనసా గిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ రాష్ట్రంలో అవసరం అనుకుంటే ప్రభుత్వం ప్రజల సమస్యలు కూడా ఎందుకు అవసరం లేదని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అప్పుల రాష్ట్రం పేరు చెప్పి ఈ ప్రభుత్వం దొడ్డి దారిన దోపిడీ చేయడానికి కుట్ర చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యంగా తొందరలోనే వ్యవసాయ రంగం మరోపక్క విద్యారంగం ప్రారంభమ వుతున్న నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు వసతులు పుస్తకాలు. దుస్తులు. రైతులకు ఎరువులు. పంట రుణాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాధనం దుర్వినియోగం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదని గత ప్రభుత్వానికి పట్టిన కత్తి పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు.

## మ్యానువల్ స్కావెంజర్లు నమోదు చేసుకోవాలి

**జిల్లా అధికారి ఉమాపతి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 14 (జనం సాక్షి):**
మాన్యువల్ స్కావెంజర్స్ గా నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి తెలిపారు. మాన్యువల్ స్కావెంజర్స్ పునరావాస చట్టం – 2013 ప్రకారం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్, నారాయణపేట్ జిల్లా స్థాయిలో సర్వే చేయుటకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సర్వే మే 5 నుండి 12 వరకు గ్రామ, మున్సిపాలిటీ స్థాయిలలో సంబంధిత అదికారులు నిర్వహించారనీ తెలిపారు. అదికారుల నివేదిక ప్రకారం నారాయ ణపేట్ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ లేరని తెలిసిందన్నారు. ఇంకా ఎవరైనా మాన్యువల్ స్కావెంజర్స్ గ్రామ, మున్సిపాలిటీ స్థాయిలలో మిగిలిపోయినవారు ఉన్నట్లయితే 15 రోజులలోగా ఈ నెల 28వ తేదీ సాయం త్రము 5.00 గంటల వరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం లో తెలియజేయాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి


**- సివిల్ సప్లై డిఎంకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశం**



**జడ్చర్ల, మే 14 (జనం సాక్షి):**
నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల్లో ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రవి నాయక్ ను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలోని కొన్ని మండలాలలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడంలేదనే ఫిర్యాదులు తన దృష్టికి రావడంతో బుధవారం సాయంత్రం ఈ విషయం గురించి ఎమ్మెల్యే సివిల్ సప్లై డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. అన్ని మండలాల్లో కూడా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ మేరకు చర్యలు తీసుకుంటామని అన్ని ప్రాంతాల్లోనూ ధాన్యం కొనుగోళ్ళ ను వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా సివిల్ సప్లై డిఎం రవి నాయక్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారని తెలిపారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాసం

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు మండల అధ్యక్షుడు కేఎం నారాయణ**



**మహమ్మదాబాద్ మే 14 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా అర్హులైనవారు రుణాలు పొందుతారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే.ఎం.నారాయణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలు షరతులు లేకుండా పేద ప్రజలకు పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం, ప్రతిపక్ష పార్టీలు ఫేక్ ప్రచారాలను నమ్మొద్దు అని ప్రజలకు తెలియజేశారు.

## మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో

# ప్రవేశాలకు దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్




**గద్వాల నడిగడ్డ, 14 (జనం సాక్షి)**
ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులను ఆహ్వానిస్తూ రూపొందించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల్లో 2025-2026 విద్యాసంవత్సరానికి 5, 6, 7, 8 తరగతులు, ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి టీ జీ ఎం ఆర్ ఇ ఐ ఎస్ అధికార వెబ్సైట్ tgmreis-telangana.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశాల వివరాలు,దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 7207998985, 7331170829 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు నిషా పార్విన్ ,ముస్కాన్ బేగం రాష్ట్ర 4వ ర్యాంకు, జనీరా తబస్సుం, అల్ఫియా, చాంద్ బీలు ఉత్తమ ఫలితాలు సాధించడాన్ని జిల్లా కలెక్టర్ అభినందించి, ఈ విజయాలు మైనారిటీ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ పార్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక నుంచి వరి ధాన్యం రానివొద్దు : ఎస్సై



**కృష్ణ, మే 14 (జనం సాక్షి):**
కర్ణాటక నుంచి బస్తా వరి ధాన్యం రాష్ట్రంలోకి రానివొద్దని కృష్ణ ఎస్సై నవీద్ అన్నారు. రబీ సీజన్లో నారాయణపేట జిల్లా లోకి పొరుగు రాష్ట్రం అయిన కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు కృష్ణ పోలీస్ స్టేషన్, పరిధిలోనీ ఏర్పాటుచేసిన చేగుంట, కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్‌లను ఎస్ఎమ్ నవీద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చెక్ పోస్ట్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపియాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టర్ ఉద్యోగాలు

**- జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, మే 14 (జనం సాక్షి)**
గద్వాల ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్, గౌరవ వేతనం కింద పని చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 10 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 19 సీనియర్ రెసిడెంట్లు, 05 ట్యూటర్ పోస్టులకు ఈనెల 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు కాంట్రాక్టు పద్ధతిలో, సీనియర్ రెసిడెంట్లు, ట్యూటర్లు గౌరవ వేతనం క్రింద పనిచేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఈనెల 28వ తేదీన వాక్ - ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు https://gadwal.telangana.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## డిప్లమో ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్ ప్రవేశాలకు దరఖాస్తులు

**- జిల్లా జోలి,చేనేత శాఖ అధికారి గోవిందయ్య**

**గద్వాల నడిగడ్డ, మే 14 (జనం సాక్షి)**
కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో మూడేళ్ల డిప్లమో ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు చేనేత, జౌల శాఖ సహాయ సంచాలకులు పి.గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్స్‌కు సంబంధించిన రాష్ట్ర విద్యార్థులకు 60% సీట్లు కేటాయించారని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25 తేది వరకు tsht.telangana.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ఐడిఓసిలోని అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ కార్యాలయంను సంప్రదించాలని ఆయన కోరారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సు ప్రవేశాలపై అవగాహన కల్పించేందుకు టీఎస్‌సీఓ హైదరాబాద్ నుండి ప్రత్యేకాధికారి రతన్ కుమార్ ఈ నెల 16వ తేదీన ఉదయం 10:30 గంటలకు, శ్రీ భగవాన్ జీవ్యేశ్వర ఆలయం ప్రక్కన, వేదనగర్ కాలనీ, జోగులాంబ గద్వాలలో అవగాహన కార్యక్రమంలో పాల్గొననున్నారనీ ఆయన తెలిపారు. కావున జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలోని చేనేత సంఘాల అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈనెల 16వ తేదీన జరిగే ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ 10వ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలుతో పాటు దరఖాస్తు ఫారాన్ని నింపి ఈ అవగాహన సదస్సులో సమర్పించవచ్చని ఆయన తెలిపారు.

## బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు





**మక్తల్, మే 14 (జనంసాక్షి)**
మక్తల్ బస్టాండ్‌లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మక్తల్ పోలీసు కానిస్టేబుల్ మహేష్ తెలిపారు. బుధవారం మక్తల్ బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్‌లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచిత వ్యక్తులు ఏమైనా తిను బండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచిం చారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎదగాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**



**జడ్చర్ల, మే 14 (జనం సాక్షి):**
క్రికెట్ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి జిల్లా స్థాయిలో తమ సత్తాను చాటి రాష్ట్ర స్థాయిలో రాణించాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఆకాంక్షించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాస్థాయి అండర్ 19, 23 పోటీలకు జడ్చర్ల మినీ స్టేడియంలో ఉమ్మడి జిల్లా జట్టు ఎంపికలను బుధవారం నిర్వహించారు. ఎంపికకు జడ్చర్ల, షాద్నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల నుంచి 60 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన చైర్ పర్సన్ పుష్పలత పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి జిల్లా స్థాయిలో తమ సత్తాను చాటి రాష్ట్ర స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, రమేష్, ఉమా శంకర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కోనేటి నరసింహులు, రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు అశోక్ యాదవ్, బాద్మి రవి శంకర్, నరసింహ యాదవ్, షైవాక్ అసోసియేషన్ అధ్యక్షులు కాల్వ రాంరెడ్డి, ఎండిసిఏ పరిశీలకులు మన్నాన్ నియర్, విజయ్, క్రీడాకారులు శ్రీ హరి, అన్సారీ, రవి, విజయ్, కోచ్ లు మోయిన్, మహేష్ పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**శ్రీరంగాపూర్ మే 14 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని సేరిపల్లె గ్రామానికి చెందిన బి వినోద్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశంతో రూ.22,500 చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు చిన్నారెడ్డికి, సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు రాముడు, కాంగ్రెస్ నాయకుడు గట్టు యాదవ్, బి లక్ష్మణ్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో అకాడమిక్ హైట్స్ విద్యార్థుల ప్రతిభ

**అమీన్పూర్, మే 14, (జనం సాక్షి) :** ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే విద్యార్థులకు పాఠశాలకు గుర్తింపు వస్తుందని అకాడమిక్ హైట్స్ పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం విడుదలైన సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో బీరంగూడ అకాడమిక్ పాఠశాల విద్యార్థులు 100 శాంతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసరావు బుధవారం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. వేద రూపా ఆశ్రిత 486/500 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. స్నిగ్ధ రెడ్డి 483, మహమ్మద్ అబ్దుల్ చిస్తి కరీం 480 సాధించారు. 16 మంది విద్యార్థులు 90శాంతం ఉత్తీర్ణత, 22 మంది విద్యార్థులు 80శాంతం, 27 మంది విద్యార్థులు 70 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులను అభినందించిన వారిలో డైరెక్టర్ శిరీష రెడ్డి ఉపాధ్యాయులు ఉన్నారు.





## జిల్లెల్ల రాములును సన్మానించిన ధ్యాప నిఖిల్ రెడ్డి

**ఊర్కొండ మే 14 (జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ ఎస్టీ జిల్లా మానీటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ గా నియమితులైన జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు ను మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, భాస్కర్, రవి గౌడ్, నాయకులు చంద్రకాంత్, వెంకటేష్, శ్రీశైలం, దున్న భాస్కర్ తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

### - రూ.29 వేల నగదు స్వాధీనం

**కృష్ణ, మే 14 (జనం సాక్షి):**
కృష్ణ మండల కేంద్రం కృష్ణ రైల్వే బ్రిడ్జి సమీపంలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి ఆడుతున్న వ్యక్తులను 29 వేల 420 రూపాయలను పట్టుకున్నారు. బుధవారం పేకాట స్థావరంపై మధ్యాహ్నం 02:00గంటల సమయంలో కృష్ణ ఎస్సై నవీద్ సిబ్బంది కలిసి కృష్ణా గ్రామ శివారులోని కృష్ణా రైల్వే బ్రిడ్జి సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసి అందర్ బాహర్ ఆడుతున్న .హెచ్ నాగేష్,రాజు,మహమ్మద్ గుర బసయ్య , తాండూరు లక్ష్మప్ప కొత్తపల్లి, మాగనూర్ కరియప్ప గుల్బర్గా అనే ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా దాడి చేసి వారి నుండి పేక ముక్కలు, 29420 రూపాయల స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్ఐ తెలిపినారు.

## బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

**బిజినేపల్లి మే 14 జనం సాక్షి:**
క్షణికావేశంలో మొల్గర శ్రీనివాసులు (55) అనే వ్యక్తి బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఎస్ఐ కె. శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మృతుడు శ్రీనివాసులు, భార్య నీలమ్మలు కుటుంబ పోషణ భారమై కొట్లాడ కున్నారు. క్షణికావేశానికి గురైన శ్రీనివాసులు గ్రామ సమీపంలోని అయ్యగారి బాయిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పిడినట్లు మృతుడి కొడుకు సిద్దు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. స్థానికుల సహకారంతో బావిలో నుంచి శవాన్ని బయటకు తీసి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చారిత్రాత్మకం

### ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**మక్తల్, మే 14 (జనంసాక్షి)**
మక్తల్ నియోజవర్గ వాసులకు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న డయాలసిస్ సెంటర్ పూర్తిస్థాయి సౌకర్యాలతో అన్ని హంగులతో అందుబాటులోకి వచ్చిందని, ఇకమీదట మక్తల్ నియోజకవర్గం ప్రజలు డయాలసిస్ సేవల కోసం నారాయణపేట లేదా మహబూబ్‌నగర్ కు వెళ్లాల్సిన అవసరం లేదని పూర్తిగా మక్తల్ ప్రభుత్వాసుపత్రి పరిధిలోని డయాలసిస్ సెంటర్ లో సేవలను ఉచితంగా అందుకోవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. బుధవారం డయాలసిస్ సెంటర్లో అయిదు పడకల సామర్థ్యంతో పేషెంట్లకు డయాలసిస్ సేవలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత జనవరిలో వైద్యారోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ను దాదాపు కోటి నలభై లక్షల రూపాయలతో ప్రారంభించుకున్నామని, అయితే కొన్ని సౌకర్యాలు అందుబాటులో లేక కాస్త ఆలస్యమైందని, ప్రస్తుతం అన్ని సౌకర్యాలు కల్పించి పూర్తిస్థాయిలో డయాలసిస్ సెంటర్ సేవలను ప్రారంభించుకున్నామని తెలిపారు. దీనిపై ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేశాయని, గత 10ఏళ్లుగా మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలని ఎందుకు గత పాలకులకు ఆలోచన రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100కు పైగా నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభమయ్యాయని, రాష్ట్రంలో మొత్తం 119 నియోజవర్గాలు ఉంటే 100కు పైగానే నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్ సేవలు అందుబాటులోకి



రాగా మక్తల్ నియోజవర్గంలో మాత్రం డయాలసిస్ సెంటర్‌ను గత పాలకులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. సరిహద్దు గ్రామాల్లో ఉన్న ప్రజలు గతంలో నారాయణపేట లేదా మహబూబ్నగర్ కు వెళ్లాలంటే వందకు పైగా కిలోమీటర్లు ప్రయాణించి వ్యయా ప్రయాసలకోర్చి డయాలసిస్ సేవల కోసం చాలా ఇబ్బందులు పడేవారని అన్నారు. ఇక మీదట మక్తల్ లోనే డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభంతో.. ప్రజల ఇబ్బందులు తొలగించామన్నారు. డయాలసిస్ సెంటర్ నిర్వహణ కోసం దాదాపు నెలకు 5 నుంచి 6 లక్షల వరకు వ్యయం అవుతుందని.. ఏడాదికి కనీసం 60 లక్షల రూపాయలు డయాలసిస్ సెంటర్ నిర్వహణకు ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే మఖ్తల్ లో 150 పడకల ఆసుపత్రి పనులను ప్రారంభించుకున్నామని .. అతి త్వరలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలకు అందుబా టులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వైద్యాన్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డయాలసిస్ సెంటర్ సిబ్బందిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, నేతలు చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ ,శాలంబిన్ ఉమర్, నేతలు వల్లంపల్లి లక్ష్మణ్, కావలి తాయప్ప, గాయత్రి అనిల్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవికుమార్, వాకిటి నాగరాజు, అబ్దుల్ రెహమాన్, మెకానిక్ రాము ,రహీం పటేల్, గద్వాల రవి ,మొగులప్ప, కృష్ణమూర్తి, అక్కల రాకేష్ ,గార్లపల్లి అశోక్ గౌడ్ ,హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ వినుత, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, సివిల్ ఆస్పత్రి జూనియర్ అసిస్టెంట్ యాదగిరి ,డయాలసిస్ సెంటర్ ఆపరేటర్స్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్‌లో ధాన్యం నమోదు వేగవంతం చేయాలి : ఏపీఎం

**బిజినేపల్లి మే 14 జనం సాక్షి :**
రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఆన్లైన్ నమోదును వేగవంతం చేయాలని ఐకేపీ సిబ్బందిని ఏపీఎం విజయ ఆదేశించారు. మండలంలోని మంగనూర్‌లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని మార్కెంటింగ్ శాఖ అధికారులతో కలిసి అకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. ఇప్పటి వరకు 688 మంది రైతుల నుంచి 40,002 క్వింటాల వరి ధాన్యం సేకరించగా 626 మంది రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయగా 62 మంది వివరాల



నమోదు కొనసాగుతుందన్నారు. రోజు రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకరావడంతో కేటాయించిన మిల్లుకు ధాన్యం పంపడంతో పాటు వ్యవసాయ శాఖ అధికారులతో పంట నమోదు చేపట్టిన వారికే ఆన్లైన్ నమోదు సాధ్యమవతుందన్నారు. కౌలు రైతుల. వివరాల నమోదుకు ఇబ్బందులు తలెత్తుండడంతోనే భూయజమానుల వివరాలను సేకరించుకొని నమోదు చేపట్టడంతో కొంత ఆలస్యమవుతుందన్నారు. చివరి గింజ వరకు వరిధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీసీ కళావతి తదితరులు ఉన్నారు.

## మెడికల్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అసహనం

**నారాయణపేట జిల్లా బ్యూరో మే 14 (జనం సాక్షి):**
నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. అలాగే అదే గ్రామంలో సిఎం పునాది వేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పునాదు ల్లోనే ఉండడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల ఆవరణలో రూ.26 కోట్ల వ్యయంతో నిర్మించబోయే నర్సింగ్ కళాశాల కోసం స్థలాన్ని, అలాగే రూ. 24 కోట్లతో నిర్మించే ఎంసిహెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సెంటర్ స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఎంసిహెచ్, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని టీజీ ఎంఎస్ఐడీసీ ఈఈ రాజేందర్‌ను ఆదేశించారు. అనంతరం మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల తరగతి గదులకు వెళ్లి తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. నర్సింగ్ విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. నర్సింగ్ కళాశాలలో ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉన్నాయా? అని విద్యా ర్థినులతో వాకబు చేశారు. కొందరు విద్యార్థినిలు భోజనం సరిగ్గా ఉండటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన కలెక్టర్ వంట ఏజెన్సీ వాళ్లతో మాట్లాడి నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని విద్యార్థినులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్‌కు సూచిం చారు. మిగతా జిల్లాలతో పోలిస్తే ఇక్కడ అత్యా ధునిక వసతులతో కళాశాల భవనం ఉందని, ప్రారంభంలో కొంత ఇబ్బం దులు ఉండడం మామూలేనని, కానీ వాటిని అధిగమించేందుకు అధికారులు కృషి చేస్తారని, మీరు మాత్రం చదువుపై ఎక్కువ దృష్టి పెట్టాలని కలెక్టర్ విద్యార్థినులకు సూచించారు. ఆ తర్వాత మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో మాట్లాడి కళాశాల నిర్వహణ, ఇంకా ఏమేమి అవసరం అనే అంశాలపై ఆమె చర్చించారు.

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల పరిశీలన**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఫిబ్రవరి 21న నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామంలో భూమి పూజ చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనులు



ఇంకా బేస్ మెంట్ స్థాయిలోనే కొనసాగుతుండగా, నిర్మాణ పనులను వేగంగా చేయించాలని ఇంటి యజమానినీ, హౌసింగ్ పీడీ శంకర్‌ను ఆమె ఆదేశించారు. అలాగే అదే గ్రామంలో నిర్మిస్తున్న మరో ఇంది రమ్మ ఇంటి నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించి, తొందరగా పూర్తి చేయాలని సూచిం చారు. చివరగా కలెక్టర్



సింగారం చౌరస్తాలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంక్‌ను పరిశీలించి,రోజుకు ఎన్ని లీటర్ల పెట్రోల్, డీజిల్ విక్రయం జరుగుతుందని? సిబ్బంది జీతాలు పోగా, నెలకు ఎంత లాభం వస్తుందనీ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళ ను అడిగి తెలుసుకున్నారు. పెట్రోల్ బంక్ ఆర్థిక లావాదేవీల రికార్డులను కలెక్టర్ క్షు ణ్ణంగా పరిశీలించారు. డిఆర్డివో మొగులప్ప, కృష్ణమూర్తి, ఏ.ఈ. సాయి ము టరారి, ఎంపీడీవో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు భీష్మరాజ్ ఫౌండేషన్ చేయూత

## భిష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 14 (జనం సాక్షి):** పేదరికం కారణంగా చదువుకు దూరమవు తున్న విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని భిష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల వెలువడిన పరీక్షా ఫలితాలలో పదవ తరగతి, ఇంటర్మీడి యట్‌ల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజే శారు. ఇంటర్మీడియట్‌లో 989/1000 మార్కులు సాధించిన నారాయణపేట అశోక్ నగర్‌కు చెందిన కే.హనుమంతు కుమార్తె కే.పావనికి రూ.25వేలు, ఇంటర్మీడియట్‌లో 958/1000 మార్కులను సాధించిన సింగారం గ్రామానికి చెందిన బి.కనకప్ప కుమారుడు బి.భరత్‌కు రూ.20వేలు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 469/470 మార్కులను సాధించిన దామరగిద్ద గ్రామానికి చెందిన పీఈటీ వెంకటేష్ కుమార్తె అక్షయకు రూ. 25 వేలు, 10వ తరగతిలో 566/600 మార్కులను సాధించిన వందరగుట్ట తాండకు చెందిన ఆటో డ్రైవర్ బాలునాయక్ కుమార్తె హరిషకు రూ. 20వేలు,10వ తరగతిలో 566/600 మార్కులను సాధించిన బాపునగర్ కు చెందిన బుల్లెట్ సూరి కుమారుడు కార్తీకేయకు రూ.25వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజే శారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ పేదరికం కారణంగా చదువులకు దూరం అవుతు న్న పేద విద్యార్థినీ విద్యార్థులకు చేయూతని చ్చేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. పేదరికంతో బాధపడుతూ పాఠశాలలు, కళాశాలల ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న ఎంతో మంది విద్యార్థులకు ఫీజులను చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. చదువుకునే ఆసక్తి ఉండి ఫీజులు కట్టలేక చదువుకు దూరం అవుతున్న వారికి సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, వై.సంతోష్, జేవీ.రావు, అశోక్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, అఖిల్, నందుకుమార్, వెంకటరావు, మన్నె గోపాల్, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**బడీడు పిల్లలను బడిలో చేర్పిద్దాం: రాజ్ కుమార్ రెడ్డి**

పేదరికం కారణంగా విద్యకు దూరమవుతున్న బడేడు పిల్లలను బడిలో చేర్పించేం దుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ నుండి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నా మని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పేర్కొ న్నారు. చదువుకు దూరమ య్యే బాలల వివరాలను సేకరించి వారిని పాఠశాలల్లో చేర్పిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీ తంగా ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

# పంట మార్పిడితో అధిక దిగుబడులు



**నంగునూరు, మే 14 (జనం సాక్షి)** పంట మార్పిడి విధానంతో సుస్థిర ఆదాయాన్ని పొందేందుకు చొరవ చూపాలని తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సరిత, శ్వేత రైతులకు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తోర్నాల వ్యవసాయ పరిశోధన క్షేత్రానికి చెందిన శాస్త్రవేత్తలు సరిత, శ్వేత ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు సూచనలు అందజేశారు. పంట మార్పిడి విధానాన్ని పాటించడం వల్ల తరచుగా పంటలకు వచ్చే తెగుళ్లను నివారించవచ్చు అన్నారు. పంట మార్పిడి చేయడం వల్ల పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. దీనివల్ల పంట నష్టం తగ్గి రైతులకు సుస్థిర ఆదాయం లభిస్తుందని తెలిపారు. యూరియా అధికంగా వాడటం వల్ల, మొక్కలు పచ్చగా, మృదువుగా మారి, చీడపీడలు ఎక్కువగా సోకే అవకాశం ఉంటుందన్నారు. నేలలో సేంద్రియ పదార్థం తగ్గిపోయి, ఇది నేలలోని సారవంతమైన పొరను తగ్గిస్తుందని తెలిపారు. ప్రైవేటు విత్తన కంపెనీ వాళ్ళు వచ్చినప్పుడు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఏడీఏ పద్మ రైతులకు సూచించారు. ప్రతి మంగళవారం పాలమాకుల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం ఉంటుందని, రైతులు వినియోగించుకోవాలని ఏడిఏ పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.గీత, నంగునూరు రైతు ఉత్పత్తి దారుల సంస్థ సీఈవో రంగు అశోక్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు చొప్పరి శిరీష, సాయి వర్మ, ,ప్రేమ్ సాగర్, పవన్, చైతన్య, ప్రవళిక, కవిత, రమ్యశ్రీ పలువురు రైతులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో గొడవ... కేసు నమోదు

**రేవల్లి, మే 14 (జనంసాక్షి)** రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన అంకూరి దేవమ్మ భర్త నాగయ్య వయస్సు 61, మంగళవారం రాత్రి ఇంటికి వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన ఎత్తపు నడీపయ్య పాత గొడవలు మనసులో పెట్టుకొని, దేవమ్మ ను బూతు మాటలు తిట్టి, కర్రతో కొట్టాడు. దేవమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రేవల్లి మండల ఏఎస్ఐ మల్లయ్య తెలిపారు.

# కర్ణాటక ధాన్యాన్ని కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

## మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 14 (జనం సాక్షి):** కర్ణాటక రాష్ట్ర వరి ధాన్యం కొంటె చర్యలు తప్పవని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా దామర గిద్ద మండల పరిధి లోని కానుకుర్తి గ్రామ ధాన్య భాండాగారాన్ని ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేశారు. గోడౌన్ లోని ధాన్యం నిల్వల వివరాలు, రికార్డులను పరిశీలించారు. కర్ణాటక నుండి అక్రమంగా ధాన్యాన్ని తరలించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. వరి పండించే రైతుల వివరాలు క్రమం తప్పకుండా గ్రామాలకు వెళ్లి తెలుసుకోవాలని, రైతుల పట్టా పాసుపుస్తకాలను పరిశీ లించి వారు ఎన్ని ఎకరాలలో ధాన్యాన్ని పండిస్తున్నారో రికార్డ్ చెయ్యాలని ఆదేశిం చారు.అక్రమ కొనుగోళ్లను ప్రోత్సహించినచో వ్యవసాయ అధికారులు, ధాన్యం కొను గోలుదారులను, రైస్ మిల్లుల యజమానులను చట్టపరంగా శిక్షిస్తామని అన్నారు. రైతుల కు ఎటువంటి ఆసౌఖర్యా లున్నె తమను నేరుగా కలిసి విన్నవించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లక్ష్మణ్, వ్యవసాయ అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

- కడారి శ్రీనివాస్ యాదవ్ అందజేత

**వెల్దండ మే 14 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని కోట్ర గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి కోట్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ యువజన మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్ యాదవ్ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్వాహకులకు 10,116 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దాతను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ రాములు మాజీ సర్పంచ్ జంగయ్య,లాయర్ మల్లయ్య, వెంకటయ్య, శ్రీను, అల్లాజి, వెంకటయ్య, హుస్సేన్, కృష్ణయ్య, నిరంజన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న యువ వికాసం ఇంటర్వ్యూలు



**వెల్దండ మే 14 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికను బుధవారం ఎపీఓ ఈశ్వర్ జి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు కొనసాగాయి. అంతేకాకుండా నిరుద్యోగ యువత చాలామంది ఈ పథకాన్ని వినియోగం చేసుకునేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ దేవేందర్ పవర్‌తో పాటు చెర్కూర్ కెనడా బ్యాంక్ మేనేజర్ కార్యదర్శి గిరి వికాస్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత కరాటే శిక్షణ ప్రారంభం





**వెల్దండ మే 14 (జనం సాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని కరాటే మాస్టర్ చందు ఆధ్వర్యంలో ఉచిత కరాటే ఉచిత శిక్షణ ప్రారంభించారు. వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో ప్రతిరోజు ఉదయం దాదాపు 60 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. గత ఆరు సంవత్సరాలుగా కరాటే మాస్టర్ చందు తాను నేర్చుకున్న విద్యను పదిమందికి పంచాలని ఉద్దేశంతో వందలాది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఆడపిల్లల ఆత్మరక్షణ కోసం ఈ కరాటే ఎంతగానో ఉపయోగపడుతుంది. వారికి శిక్షణ ఇవ్వడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని చందు మాస్టర్ అన్నారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులకు కరాటే, టైక్వాండో, రింగ్ ఫైట్ , కర్ర సాము, నాన్ చాక్, శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కరాటే నేర్చుకోవాలి అనుకుంటే బాలబాలికలకు 8 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వరకు ఆడ మగ ఎవరైనా నేర్చుకోవచ్చు. అమ్మాయిలు కరాటే శిక్షణ పొంది ఆత్మ రక్షణ పొందాలని కోరుకుం టున్నాను. అమ్మాయిలపై ఏదో ఒకచోట దాడులు, అత్యాచారాలు, వేధింపులు హత్యలు, జరుగుతు న్నాయి. వీటిని ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరు విద్యార్థులు కరాటే నేర్చుకోవాలని ఉచిత కరాటే శిక్షణ వినియోగించుకోవాలని కరాటే మాస్టర్ చందు తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల చందు మాస్టర్ ని గ్రామస్తులు కూడా అభినందించారు.